# ముదిరాజ్ యూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక

**పలు మండలాలకు అధ్యక్షుల ఎన్నిక**
**ప్రతిగ్రామంలో కమిటీ ఎన్నిక చేయాలి**
**త్వరలోనే మక్తల్ లో ముదిరాజ్ మహాసభ ఏర్పాటు చేయాలి**
**మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 4 (తెలంగాణకెరటం) :** మక్తల్ నియోజకవర్గంలో వివిధ మండలాలకు యూత్ అధ్యక్షులను ఎన్నిక చేశారు, మక్తల్. యూత్ అధ్యక్షునిగా సురేందర్ ను ఊట్కూర్ మండల యూత్ అధ్యక్షునిగా చాపలి రమేష్ ను మాగనూరు మండల యూత్ అధ్యక్షునిగా శ్రీనివాసులను కృష్ణ మండల యూత్ అధ్యక్షునిగా నరసింహను అదేవిధంగా నారాయణపేట జిల్లా యూత్ కార్యదర్శిగా తమపను మక్తల్ టౌన్ అధ్యక్షునిగా రంకుల అశోక్ను ఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ స్థానిక మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో వారి గృహం నందు నియామక పత్రాలను నారాయణపేట జిల్లా యూత్ అధ్యక్షుడు కర్ని గాసం నరసింహ ముదిరాజ్ అదేవిధంగా ముదిరాజ్ జర్నలిస్టు నారాయణపేట అధ్యక్షుడి ఆధ్వర్యంలో పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో కమ్యూనిటీతో సంబంధం లేకుండా ప్రజలందరి మననాల పొందే విధంగా ముదిరాజుల పని చేయాలని ప్రతి గ్రామంలో కూడా ముదిరాజ్ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రతి గ్రామంలో చేపల సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా కిందిస్థాయిలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా మన ముదిరాజులందరూ ఐక్యతతో పని చేయాలని ఎలాంటి తప్పిదాలు జరిగినా కూడా వారందరినీ కలుపుకుపోయే విధంగా ఈ యొక్క నూతనంగా ఎన్నికైనటువంటి ప్రతి అధ్యక్షుడు ఆయా మండలాలలో పనిచేయాలని వారు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక నారాయణపేట అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్ బిల్డర్ తాయప్ప ముదిరాజ్, ఎస్బిఐ రవికుమార్ ముదిరాజ్, ఓబ్లేష్ ముదిరాజ్, కల్లూరి గోవర్ధన్ ముదిరాజ్, గుంతల రవికుమార్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, నితిన్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, డీజే అనిల్ ముదిరాజ్, వాడ్ వాట్ తాయప్ప ముదిరాజ్, తో పాటు వివిధ మండలాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.






# తెలంగాణలో వ్యవసాయ విస్తరణ అడుగులు ఎటువైపు..?

**గ్రామస్థాయి లో కనిపించని వ్యవసాయ సహాయకులు**
**ప్రతీ 750 మంది రైతులకు ఒక విస్తరణ అధికారి ఉండాలన్న భారత వ్యవసాయ మండలి**
**కానీ రాష్ట్రంలో 4000 నుండి 6,000 మందికి ఒక్కరే**
**సహాయకుల నియామకం కొరకు విస్తరణ అధికారుల నిరసనలు**
**రాష్ట్రంలో గాడి తప్పుతున్న వ్యవసాయ విస్తరణ**
**రాష్ట్రంలో వ్యవసాయ శాఖను బలోపేతం చేయవలసిన ఆవశ్యకత**

**స్టేట్ బ్యూరో, అక్టోబర్ 4 (తెలంగాణ కెరటం) :** భారత దేశ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) రికమండేషన్ ప్రకారం భారతదేశంలో వ్యవసాయ విస్తరణ సేవలు సఫలం అవ్వాలి అంటే ప్రతి 750 మంది రైతులకు గాను ఒక విస్తరణ అధికారి ఉండాలి అని సూచించడం జరిగింది. కానీ తెలంగాణలో సగటున 4000 నుండి 6000 మంది రైతులకు ఒక్కరే విస్తరణ అధికారి ఉన్నారు. గ్రామీణ స్థాయిలో జరిగే వ్యవసాయాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తూ, పంటల సాగులో రైతులకు ఎప్పటికప్పుడు అవసరమయ్యే సాంకేతిక సలహాలు సూచనలు చేయడానికి గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిరంతరం గ్రామం లో అందుబాటులో ఉండాలి. తెలంగాణ లో 10,909 రెవెన్యూ గ్రామాలు, 12,700 పైచిలుకు గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం 2,600 మంది మాత్రమే వ్యవసాయ విస్తరణ అధికారులు మాత్రమే ఉన్నారు. వారు సైతం క్లస్టర్ స్థాయిలో 6 నుండి 8 గ్రామాలకు కలిపి ఒక్కరే ఉండడం వల్ల గ్రామ స్థాయిలో నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాల్సిన గ్రామ వ్యవసాయ సహాయకులు లేని లోటు వ్యవసాయ శాఖను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఎత్తి చూపిస్తుంది. మహారాష్ట్రలో సాగులో ఉన్న ఒక కోటి అరవై లక్షల ఎకరాలకు గాను 10,620 మంది గ్రామ వ్యవసాయ సహాయకులు (విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు) ఉన్నారు. ఇక్కడ మండల స్థాయిలో ఒక్కో మండలంలో కనిష్టంగా 30 మంది సిబ్బంది ఉండగా గరిష్టంగా 45 మంది వరకు ఒక్కో మండలంలో పనిచేస్తున్నారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో గరిష్టంగా ఒక మండలంలో కేవలం 8 మంది అధికారులు మాత్రమే పనిచేయడం తెలంగాణ వ్యవసాయ శాఖ లో చేపట్టాల్సిన సంస్కరణల అవసరాన్ని ఎత్తిచూపిస్తుంది.భారత వ్యవసాయ మండలి (ఐసీఏఆర్) సూచనలను పాటిస్తూ మన పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ప్రతీ గ్రామ పంచాయతీకి ఒకరీ చొప్పున, మేజర్ గ్రామపంచాయతీలు ఐతే ప్రతీ 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించి గ్రామస్థాయి లో వ్యవసాయ శాఖను పటిష్టం చేసుకోవడం జరిగింది.తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కూడా గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించుకున్నారు.మన దేశంలో ఏ రాష్ట్రంలో చూసిన కూడా సరాసరిన ప్రతీ 1,000 ఎకరాలకు ఒకరి చొప్పున వ్యవసాయ విస్తరణ అధికారి ఉండగా దేశంలోనే ఐదవ అతిపెద్ద రాష్ట్రమైన తెలంగాణలో దీనికి విరుద్ధంగా ప్రతీ 6,500 నుండి 8,000 ఎకరాలకు ఒక్కరు మాత్రమే వ్యవసాయ విస్తరణ అధికారి పనిచేస్తున్నారు. వారు కూడా ఆరు నుండి ఎనిమిది గ్రామాలకు కలిపి ఒకరి చొప్పున క్లస్టర్ స్థాయిలో నియమించబడ్డారు.సబ్ హెడ్ లైన్: గాడి తప్పుతున్న వ్యవసాయ విస్తరణ:ప్రస్తుతం రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు మధ్య వారధిగా వ్యవసాయ విస్తరణ అధికారులే వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ పరిశోధనా స్థానాలలో శాస్త్రవేత్తలు చేపట్టే నూతన ప్రయోగ ఫలితాలను రైతులకు చేరవేస్తూ, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొనే సమస్యలను శాస్త్రవేత్తలకు చేరవేయడం లో కీలకంగా వ్యవహరించే వ్యవసాయ విస్తరణ అధికారులు గత 7 సంవత్సరాలుగా మొబైల్ ఫోన్లలో డేటా ఎంట్రీ పనులతో తలమునకలై పనిచేస్తున్నారు... గతంలో వ్యవసాయ శాఖ పొలంబడి, రైతు చైతన్య యాత్రలు, సీడ్ విలేజ్ ప్రోగ్రాం, పంట ప్రయోగాలు, డెమోలు, పంట క్షేత్ర ప్రదర్శనలు, క్షేత్ర దినోత్సవాలు మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తూ వ్యవసాయ శాస్త్రవేత్తల యొక్క సలహాలు సూచనలను గ్రామ స్థాయిల్లో సభలు సమావేశాలు నిర్వహించడం ద్వారా రైతాంగానికి ఎప్పటికప్పుడు పరిచేవారు. కానీ గత ఏడు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారుల ప్రధాన బాధ్యతలు శాస్త్రీయ సలహాలు సూచనలు ఇవ్వడం నుండి మొబైల్ ఫోన్లో యాప్ లలో డేటా ఎంట్రీలు చేయడం వైపుకి మళ్ళింది. రైతుల నుండి ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతా, పట్టా పాసు బుక్కు జిరాక్సులు సేకరించడం, అనంతరం వాటిని మొబైల్ ఫోన్లో డేటా ఎంట్రీ చేయడం వంటి పనులకే వీరి విలువైన సమయంలో సింహ భాగం ఖర్చు అయిపోతుంది. దేశంలోని మిగతా అన్ని ప్రధాన రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగా నాలుగున్నర కోట్ల జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కూడా గ్రామస్థాయిలో ప్రతి వెయ్యి మంది రైతులకు ఒక గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించి గ్రామస్థాయి నుండి వ్యవసాయ శాఖను బలోపేతం





చేపట్టాల్సిన అవసరం ఉంది. అలాగే రైతులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్య అనుసంధాన కర్తగా ఉంటూ, గ్రామస్థాయిలో వివిధ వ్యవసాయ పథకాలకు సంబంధించి రైతుల నుండి పేపర్లను సేకరించడం, వ్యవసాయ అధికారులు తెలిపే సమాచారాన్ని రైతులకు తెలియజేయడం, గ్రామాలలో జరుగుతున్న విషయాలను, పంటల సాగు తీరును గ్రామాల వారీగా అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయడం వంటి నాన్ టెక్నికల్ పనులను గ్రామ వ్యవసాయ సహాయకులకు బదిలీ చేయడం వల్ల వ్యవసాయ వృత్తి విద్య కోర్సును చదువుకున్న వ్యవసాయ విస్తరణ అధికారులు.



